



# జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్‌దే..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు ఝాన్సి రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని, నవీన్ యాదవ్ ఎన్నికల గుర్తుకు చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళా ఓటర్లను, యువతను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.

గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే, యువకుడు, స్థానికుడు అయిన నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి. నవీన్ యాదవ్ నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు. జూబ్లీహిల్స్ సమస్యల గురించి, ఇక్కడి అవసరాల గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలాన్ని చేకూర్చేందుకు, జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపించేందుకు నవీన్ యాదవ్ గెలుపు అత్యవసరం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. మరింత సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి అని ఝాన్సి రాజేందర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్‌కు అనుకూలంగా వారు నినాదాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు.













